AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 29 | బుధవారం 30, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







## దీపావళి ముందు
# జన్వాడలో సారాబుడ్లు



వార్త 2లో

- మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు
- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్‌సాగర్‌కు నీటి తరలింపు
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు‘ అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



## వారం రోజుల్లో కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

వివరాలు 2లో.

కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మళ్లీ టిడిపి గూటికి బాబూ మోహన్

వివరాలు 2లో.

తెలంగాణకు చెందిన సీనియర్ నేత, నటుడు బాబు మోహన్ కేఏపాల్ కు షాక్ ఇచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మెంబర్ షిప్ తీసుకున్న ఫోటోను ఆయన విడుదల చేశారు.

## రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరీశ్



హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్ హరీష్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఎం. హనుమ ంతరావ్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్. హరీశ్‌ను స్పెషల్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఇదివరకు హరీశ్ రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. తాజాగా ప్రభుత్వం 13 మంది ఐఏఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ క్రమంలో ఎస్.హరీశ్‌ను ఐ అండ్ పీ ఆర్ స్పెషల్ కమిషనర్ గా బదిలీ చేసింది. అదనంగా రెవెన్యూ శాఖ జాయింట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా హరీశ్‌కు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణికి 588 దరఖాస్తులు రాక



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 588 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 221, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 98, విద్యుత్ శాఖ కు సంబంధించి 84, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సంబంధించి 126, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రిపొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి

వార్త 2లో



వార్త 2లో

## బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబం దిట్ట

- తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్
- దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



## యువత తలచుకుంటే అద్భుతాలు

### రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

:యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# వారం రోజుల్లో కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

## లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకో వడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటా డుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

# మళ్లీ టిడిపి గూటికి బాబూమోహన్

## సభ్యత్వం తీసుకున్న ఫోటో విడుదల

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణకు చెందిన సీనియర్ నేత, నటుడు బాబుమోహన్ కేఏపాల్ కు షాక్ ఇచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మెంబర్ షిప్ తీసుకున్న ఫోటోను ఆయన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి ప్రజాశాంతి పార్టీలో చేరిన ఆయన మళ్లీ కొన్ని రోజుల గడవక ముందే ప్రజాశాంతి పార్టీకి దూరంగా ఉన్నారు . 2024 ఆగస్టులో టీడీపీ అధినేత చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. లేటెస్ట్ గా పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. బాబు మోహన్ 1999లో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోళ్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. మళ్లీ 2004, 2014లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహాపై గెలిచారు. 2018లో బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరి.. బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ చేతిలో ఓడిపోయారు. 2023లో బీజేపీ నుంచి పోటీ చేసి దామోదర రాజనర్సింహ చేతిలో ఓడిపోయారు. లోక్ సభ ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరి 7న బాబు మోహన్ బీజేపీకి రాజీనామా చేశారు. కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసి పార్టీకి గుడ్ బై చెప్పారు. మార్చి 4న ప్రజాశాంతి పార్టీలో చేరారు. మళ్లీ లేటెస్ట్ గా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు.

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

## దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

## పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం

## మంత్రిపొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి



ఖమ్మం, అక్షిత ప్రతినిధి :

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వే్బ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# డబుల్ ఇళ్ల పేరుతో ఘరానా మోసం

## 15 మంది లక్షలు కాజేసిన దుండగుడు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట భారీ మోసానికి పాల్పడ్డారు. 15 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట వేణుగోపాల్ దాస్ అనే కేటుగాడు కుచ్చు టోపీ పెట్టాడు. కేపీహెచ్‌బీ కాలనీలో 15 మంది బాధితులను అతను మోసం చేశాడు. ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్షన్నర రూపాయల నుంచి రెండున్నర లక్షల రూపాయల దాకా వేణుగోపాల్ వసూలు చేశాడు. కిలీ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన నకిలీ తాళాలు బాధితులకు ఇచ్చి నిందితుడు బోల్తా కొట్టించాడు. తాళాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్దకు వెళ్లిన బాధితులకు భారీ షాక్ తగిలింది. అసలైన లబ్దిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర ఉండటంతో బాధితులు విస్తుపోయారు. మోసపోయామని తెలుసుకొని లబోదిబోమంటూ కేపీహెచ్‌బీ పోలీసులను బాధితులు ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు బాధితులు పిర్యాదు చేశారు. నిందితుడు వేణుగోపాల్‌ను వెంటనే అరెస్ట్ చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరిపించాలని బాధితులు పోలీసులను వేడుకున్నారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

## మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు

## దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి

## తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు

## మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

## సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్ర చేస్తా

## నవంబర్ 1న మూసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తాం

## మల్లన్న సాగర్ నుంచి హిమాయత్‌సాగర్‌కు నీటి తరలింపు

## త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం

## హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు

## దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత

## 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

## అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను

## ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం

## ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ

## విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు

## మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్దంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# బూతుపురాణంలో కేసీఆర్ కుటుంబం దిట్ట

## తండ్రి బాటలోనే నడుస్తున్న కేటీఆర్

## దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా

## మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు

## మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :

కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆ÷– నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మి పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.--------------

# పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

## కెటిఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ

## నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్మూలా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్ -10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్-9 ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా-ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్-10' రద్దయింది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్ఎండీఏపై రూ.200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడడంతో ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఫార్ములా-ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. ఇదిలాఉండగా.. ఈ రేసింగ్‌లో నిధుల గోల్‌మాల్ అంశంపై విచారణకు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది.

# బెట్టింగ్ యాప్‌లతో నష్టపోయి దొంగగా మారిన వ్యక్తి అరెస్టు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బెట్టింగ్ యాప్‌ల కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్ మరియు కెయూసి పోలీసులు సంయుక్తంగా కలిసి మంగళవారం అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు 28లక్షల50వేల రూపాయల విలువగల 334గ్రాముల బంగారు, ఒక కిలో 640 గ్రాముల వెండి అభరణాలు, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం,ఒక సెల్‌ఫోన్, చోరీలకు ఉపయోగించే సాధనాల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ కొండపల్లి ధర్మరాజు, వయస్సు 30, రాయపర్తి, వరంగల్ జిల్లా, ప్రస్తుతం హనుమకొండ,సుబేదారి, పోస్టల్ కాలనీలో నివాసం వుంటున్నాడు. నిందితుడు ధర్మరాజు డిగ్రీ పూర్తి చేసి కొద్ది కాలం రాయపర్తి మండల కేంద్రంలో బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోవడంతో హనుమకొండ పోస్టల్ కాలనీలో విద్యార్థినంటూ కిరాయి ఇంటిలో మకాం మార్చాడు. నష్టపోయిన డబ్బును తిరిగి పొందేందుకుగాను నిందితుడు వివిధ మార్గాల్లో వ్యక్తిగత రుణాలు తీసుకొని అన్‌ల్కెన్ బెట్టింగ్ అడటం ద్వారా నిందితుడు నష్టపోయి, తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించలేక పూర్తిగా అప్పులయ్యాడు. దీనితో నిందితుడు తన అప్పులను తీర్చడంతో పాటు సులభం డబ్బు640 సంపాదించాలనికొని దొంగతనాల మర్గాన్ని ఎంచుకొని దొంగగా మారాడు. ఇందుకోసం నిందితుడు చోరీలు చేసేందుకు సాధనాలను సమకూర్చుకొవడంతో పాటు, తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పగటి సమయాల్లో తాళం వేసి






వున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో నిందితుడు తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 17 చోరీలకు పాల్పడగా ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో 8, హనుమకొండ, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో 2చొప్పున, అలాగే సుబేదారి,సంగెం, ఘన్‌పూర్,పాలకుర్తి,దేవరుప్పుల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చోరీలకు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా పోలీసులు తమ వద్ద వున్న అధునిక టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని గుర్తించడంతో పాటు అతనిపై నిఘా పెట్టారు. నిందితుడు ఈ రోజు నిందితుడు తాను చోరీ చేసిన చోరీ సోత్తు అమ్మేందుకు వాహనంపై కెయూసి వైపు వస్తునట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో సిసిఎస్, కెయూసి పోలీసులు సంయుక్తంగా కెయూ క్రాస్‌లో వాహన తనీఖీల్లో నిందితుడు పోలీసులు పట్టుపడటంతో పోలీసుల విచారణ నిందితుడు పాల్పడిన నేరాలను అంగీకరించగా, నిందితుడి నుండి పోలీసులు చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొని దొంగ సొత్తు ను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, అదనపు డిసిపి రవి, క్రైమ్ ఎసిపి భోజ రాజు, హన్మకొండ ఎసిపి దేవేందర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, రఘు, శివకుమార్,కేయూసీ ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్,ఎఎిఓ సల్మాన్ పాషా, సిసిఎస్‌ఎ.ఎస్.ఐ శివకుమార్ హెడ్‌కానిస్టేబుళ్లు నజీం ఆహ్మద్ జంపయ్య,కానిస్టేబుళ్లు చంద్రశేకర్,మదూకర్,రాములు, వెంకన్న,కెయూసి,క్రైమ్ టీం లను వరంగల్ పొలిసు కమీషనర్ అభినందిచినారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగాం మండలం శామీర్ పెట్ , వడ్లకొండ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోలు కు కావలిసిన పరికరాలను, గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ... ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని... రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కేంద్రాలకి ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకి టోకెన్ లను జారీ చేయాలనీ...టోకెన్ల ప్రకారమే కొనుగోలు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకి తరలించాలన్నారు. ప్రతి కేంద్రం లో రైతులకు కావలిసిన తాగునీరు, నీడ లాంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కు సంబందించిన రికార్డులను, ఆన్లైన్ లో చేసే ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియ లో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొం టున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి



**శాలిగౌరారం అక్టోబర్ 29 అక్షిత న్యూస్ :**

ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ పాల్వాయి వెంకటేష్, లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్ ఎర్ర శంభు లింగా రెడ్డి లు అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 13వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, శంభు లింగా రెడ్డి లు మాట్లాడుతూ మహిళలు ముఖ్య%శీ%గా వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశు భ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. నెల, నెలా వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ వారు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా గర్భణి మహిళలలకు, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారా యణ, ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామశర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్, మద్ది వెంకట రెడ్డి, నిమ్మల వీరస్వామి, పిహెచ్ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి,మరియాహెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, సుమతి ,ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్ మెంట్. విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో ఫీజ్ దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు వందలాది మంది విద్యార్థులు, పలుకళాశాలలయాజమాన్యాలు, లెక్చరర్లు,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులుమద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల కాకపో వడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థి లోకం పాతాలోకానికి తోక్కిందని, అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే అంతవరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రి ఉన్నాడు తప్ప విద్యాశాఖ కు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో కళాశాల



యాజమాన్యాలు కళాశాలల ను నడపలే మని చేతులెత్తేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ను విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, పులుసు శ్రవణ్, సంతోష్, మీరజ్ మనోహర్ శివ గోపి గణేష్ తదితరులు పాల్గొన్నారు. పలువురు మద్దతు,సంఘీభా వంఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షకు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మన్ పెసర్ల జనార్ధన్, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల జిల్లా కార్యదర్శి మైలార్శెట్టి సైదారావు, స్పందన డిగ్రీ యాజమాన్యం సిబ్బంది తీకుల శ్రీనివాసరెడ్డి, ఆర్ కే ఆర్ ల్ మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజు, మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం నగేష్ రవికుమార్, సాయి గౌతమి యాజమాన్యం తీకుల సోమిరెడ్డి భగవాన్ రెడ్డి లక్ష్మయ్య, శ్రీ మేధా చైర్మన్ నాగేశ్వరరావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,డి.ఎస్.ఓ జిల్లా కార్యదర్శి భాషపంగ సునీల్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం పై విద్యార్థులు అవగాహనను పెంపొందించుకోవాలి- నాగరం గురుకుల ప్రిన్సిపాల్ సునీత



**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

తిరుమలగిరి పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం నాగారంలో అంతర్జాతీయ ఆయుర్వేదిక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీత , హెల్త్ సూపర్వైజర్ స్రవంతి, ఉపాధ్యాయుల సమక్షంలో తిరుమలగిరి గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వందన ,ఆయుష్ మెడికల్ డాక్టర్ పద్మావతి,డాక్టర్ కృష్ణవేణి సిబ్బంది అంగన్వాడి టీచర్స్ ,ఆశా కార్యకర్తలు సమక్షంలో విద్యార్థులకు ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ఆయుర్వేద మెడిసిన్స్ అందజేశారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని,ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చుని, ఆయుర్వేదం పై విద్యార్థులు అవగాహన పెంపొ ందించుకోవాలని సూచించారు. డాక్టర్స్ మాట్లాడుతూ నిత్యం ఆరోగ్యంగా ఉండాలంటే విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం చేయాలని, పూర్వీకులు అందించినటువంటి ఆయుర్వేదాన్ని ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి ..మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

వరంగల్, అక్షిత బ్యూరో:

బుదవారం హన్మకొండ లోని డాక్టర్ రాజయ్య క్యాంపు కార్యాలయంలో, జఫర్ ఘడ్ మండల బీ అర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ పునర్నిర్మనం పై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సంధర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాలు గొప్పగా అభివృద్ధి చేసుకున్నాం,కడియం శ్రీహరి మోసపూరిత చర్య వల్ల గత ఎన్నికల్లో బీ అర్ ఎస్ పార్టీ టికెట్ రాలేదు,కానీ కేసిఅర్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క బీఅర్ఎస్ కార్యకర్త కడియం శ్రీహరి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసారు,కానీ కడియం శ్రీహరి స్వార్ధం కోసం పార్టీ మారి కార్యకర్తలను మోసం చేశారు,ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం మళ్ళీ ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది కావున రాబోవు ఉప ఎన్నికలలో కడియం శ్రీహరి చేసిన మోసానికి గుణ పాఠం చెప్పే సమయం ఆసన్నమయింది,కావున ప్రతి ఒక్క బీ అర్ ఎస్ కార్యకర్త కష్టపడి పని చేసి పార్టీ పునర్నిర్మాణకి కృషి చేయాలి,రాబోవు రోజుల్లో మండల స్థాయి సమన్వయ కమిటీ ద్వారా,క్లస్టర్స్ ద్వారా గ్రామంలో ఒక సమన్వయ కమిటీ వేసుకొని ప్రజల్లోకి వెళ్ళాలి, అని తెలియజేసారు. ఈ సంధర్భంగా జఫర్ ఘడ్ మండలంలోని ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్ట పడి పని చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు ఉప ఎన్నికల్లో బీ అర్ ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్కరం కష్టపడి పని చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జఫర్ ఘడ్ మండల ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు,పార్టీ శ్రేణులు,యువ నాయకులు,కార్యకర్తలు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేదేన్నడు

**బోనస్ పేరుతో రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం**

**- ప్రారంబానికే పరిమితం అయిన కొనుగోళ్ల కేంద్రాళ్ళు**

**- మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో జోరు ధాన్యం కొనుగోలు బేజారు**

**- రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని అనంద్**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో చూపించిన శ్రద్ధ రైతుల నుండి ధాన్యం కొనుగోలులో ఎందుకు కనబరచడం లేదని రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని అనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్షిత దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభమై సుమారుగా 30 రోజులు గడుస్తున్న గ్రామాలలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను కేవలం అలంకారప్రాయంగా ప్రారంభించడంతో, రైతులు తమ ధాన్యాన్ని వర్షాలకు పాడవకుండా ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోతున్న ప్రభుత్వంలో ఉన్న వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యపు కొనుగోలును ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. బోనస్ పేరుతో రైతులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తుందని విమర్శించారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు అందిస్తామని చెప్పి రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన తర్వాత ఎప్పుడు కొనుగోలు చేసి బోనస్ ధర కల్పిస్తారని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు రైతు భరోసా, కౌలు రైతులకు సాయం, రైతు రుణమాఫీ పేరిట పథకాలు పెట్టి రైతుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు.







## గాంధీ విగ్రహం ఏర్పాటు కు ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం: కన్న పరశురాములు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**


తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గాంధీ ఘాటు వద్ద భారీ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించుటకు... రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జనగామ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఉదయం జనగామలో గాంధీ విగ్రహానికి పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గాంధీ బోధనలకు అనుగుణంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వ్యవస్థాపక చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ఆద్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తు చేసారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, మానవాళికి సంభందించిన ప్రతి సమస్యకూ గాంధీ రచనలలో మనకు పరిష్కారం లభించగలదు. గాంధీ విగ్రహం ఏర్పాటు వల్ల ఆయన బోధించిన సత్యం, అహింసా మార్గం విశ్వ వ్యాపితంగా ప్రాచుర్యం పొందగలరని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ భావిస్తున్నట్లు తెలిపారు. శాంతి, అహింస, సత్యాలను ఆయుధంగా వాడి ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి పొంది భారత దేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన సారథి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అంటూ అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్రృమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు శ్రీరాం శ్రీనివాస్, రేణుకుంట క్రిష్ణ, గాదె నర్సింహులు, కాముని శ్రీనివాస్ బాబు, రంగు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# పేదరికం - సంపద - గతితర్కం




"దేశాల సంపద పెరుగుదలకు దోహదం చేసే అంశాలు ఏవి? ఆటంకపరిచే అంశాలు ఏవి?" అన్న విషయం మీద చేసిన పరిశోధనలకు గాను ముగ్గురు అమెరికన్ ఆర్థికవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి (సరిగ్గా చెప్పాలంటే అది రిక్స్ బ్యాంక్ బహుమతి) దక్కింది. సంపద పెరుగుదలలో ఆ యా దేశాలలో ఉనికిలో ఉండే వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని వారి పరిశోధనలో నిర్ధారించారు. ఎన్నికల ప్రజా స్వామ్యం వంటి పశ్చిమ దేశాల వ్యవస్థలు సంపద పెరుగుదలకు దోహదం చేస్తాయని వారు తెలిపారు. వలసవాదం ఎక్కడెక్కడ "వలస వచ్చిన వారితో స్థిర నివాసాలు" ఏర్పరచిందో అక్కడల్లా సంపద బాగా వృద్ధి చెందిందని వారు నిర్ధారించారు. అటువంటి స్థిర నివాసాలు ఏర్పరచకుండా, వలసల నుండి "పిండుకునే వ్యవస్థలను" మాత్రమే ఏర్పరచిందో అటువంటి చోట్ల అవి సంపద వృద్ధికి హానికరంగా పరిణమించాయని భావించారు. ఈ ఆర్థికవేత్తల పరిశోధన, నిర్ధారణలు అనేక విమర్శలకు దారి తీశాయి. పశ్చిమ దేశాల మాదిరి ప్రజాస్వామ్య వ్యవస్థలు లేకుండానే తూర్పు ఆసియా దేశాలు ఆర్థికాభివృద్ధిలో విజయాలు సాధించాయని, దానితోబాటు ఆ దేశాలు అవినీతి రహితంగా వృద్ధి చెందాయని, అదే పశ్చిమ దేశాలు వేగంగా వృద్ధి చెందిన కాలంలో వృద్ధి తోబాటు తీవ్ర స్థాయిలో అవినీతి కూడా చోటు చేసుకుందని విమర్శకులు అన్నారు. తమ వెంట తమ బంధుమిత్రులను, అనుచరులను తెచ్చుకుని కొత్త ప్రదేశాలలో స్థిరనివాసాలు ఏర్పరచుకోవడం జరిగిందే తప్ప తక్కిన వారిని అనుమతించలేదని మరికొందరు అన్నారు. పశ్చిమ దేశాల వ్యవస్థలను పవిత్రమైనవిగా చిత్రించే ప్రయత్నం చేశారే తప్ప వలసవాదం సాగించిన అణచివేతను వారి పరిశోధన విస్మరించిందని మరి కొందరు అన్నారు. ఇక్కడ మనం ఆ పరిశోధకుల వాదనల లోతుల్లోకి గాని, వారిని విమర్శించే వారు సహేతుకంగా విమర్శించినా, లేకున్నా, ఆ విమర్శల లోతుల్లోకి గాని పోవడం లేదు. అటు పరిశోధకులు, ఇటు విమర్శకులు ఇరు పక్షాలూ వృద్ధి, వెనుకబాటుతనం గురించి వ్యక్తం చేసిన అవగాహనలోనే మౌలికమైన లోపం ఉందన్న సంగతిని నొక్కి చెప్పదలుచుకున్నాను. పేదరికం అంటే ఆర్థిక వృద్ధి లేకపోవడమే అని వారు భావిస్తున్నారు. వృద్ధితోబాటు పేదరికం కూడా పెరుగుతుందన్న గతితార్కిక అవగాహన వారికి లోపించింది. ఒక దేశాన్ని మొత్తంగా ఒక జాతిగా పరిగణిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలున్న దేశాలు ఆర్థికవృద్ధి చెందాయని, కొల్లగొట్టే వ్యవస్థలు ఏర్పడిన దేశాల్లో ఆర్థిక వెనుకబాటుతనం ఉన్నదని వారు నిర్ధారించారు. కొన్ని దేశాలు ముందుకు పోయినందువల్లే మరికొన్ని దేశాలు వెనుకబడిపోయాయన్నది అంతర్లీనంగా వారి వాదన సారాంశం. వారు విస్మరించిన అంశం ఏమంటే, అసలు పెట్టుబడిదారీ ఆర్థికవృద్ధి అంటేనే దానితోబాటు పేదరికం కూడా పెరుగుతుందన్న మౌలిక వాస్తవం. దీనినే ఏండ్రి గుండెర్ ఫ్రాంక్ "వెనుకబాటుతనపు అభివృద్ధి" అన్న పదంతో వర్ణించారు. వెనుకబాటుతనం అంటే వృద్ధి లేకపోవడం కాదని, సంపద వృద్ధి చెందే క్రమంలోనే వెనుకబాటుతనం కూడా వృద్ధి చెందుతుందని దానర్థం. సంపద పెరుగుదలతోబాటు పేదరికం కూడా పెరుగుతుందనే మౌలికాంశాన్ని రిక్స్ బ్యాంక్ బహుమతి గ్రహీతలు పూర్తిగా విస్మరించారు. సంపద పెరగడంతోబాటు పేదరికం ఎందుకు పెరుగుతుంది? కొన్ని దేశాలు ఆర్థిక వృద్ధి సాధించగా మరికొన్ని దేశాలు ఎందుకు వెనుకబడిపోతాయి? పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి అనివార్యంగా కొల్లగొట్టి పోగేసుకున్న పెట్టుబడితో ముందుకు సాగుతుంది. అలా కొల్లగొట్టబడ్డ చిన్న చిన్న ఉత్పత్తిదారులంతా పేదరికంలోకి దిగజారిపోతారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వారిలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే తన పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలోకి కార్మికులుగా, ఉద్యోగులుగా ఇముడ్చుకుంటుంది. ఒకపక్క కొల్లగొట్టే ప్రక్రియ కొనసాగుతూనే వుంటుంది. మరోపక్క పెట్టుబడిదారీ వ్యవస్థలో స్థానం పొందలేని వారంతా పేదరికంలోకి దిగజారిపోతూనే వుంటారు. ఒకవేళ పేదరికంలోకి జారిపోయిన వారి సంఖ్య పెరగకపోయినా, వారి పేదరికం మాత్రం పెరుగుతూనే వుంటుంది. కొల్లగొట్టి పోగేసుకోవడం అనే పెట్టుబడిదారీ క్రమం నిరంతరాయంగా కొనసాగే ప్రక్రియ. అందుచేత పేదలూ పెరుగుతూంటారు. వారి పేదరికమూ పెరుగుతూపోతుంది. అందువల్లనే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒకవైపు సంపద పోగుబడుతూ వుంటే మరోపక్క పేదరికం కూడా పెరుగుతూనే వుంటుంది. ఈ పెట్టుబడిదారీ విధానంలో సంపద పోగుబడే తీరును మొత్తంగా చూడకుండా, విడివిడిగా చూడడం వల్ల సమగ్రమైన అవగాహన ఏర్పడకుండా పోతుంది. 1850 దశకం నుండి 1914 (మొదటి ప్రపంచ యుద్ధం) వరకూ పెట్టుబడిదారీ వ్యవస్థ సుదీర్ఘకాలం పాటు వేగంగా వృద్ధి సాధించింది. ఈ కాలంలో పెట్టుబడిదారీ విధానం ఒక ప్రపంచవ్యాప్త వ్యవస్థగా బలపడింది. బ్రిటన్ నుండి యూరప్ ఖండానికి మొత్తంగా విస్తరించింది. యూరప్ నుండి శీతల ప్రదేశాలైన కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి చోట్లకు వలసలు పోయారు. (ఈ దేశాలనే "కొత్త ప్రపంచం" అని అంటారు) అక్కడికి కూడా పెట్టుబడిదారీ విధానం విస్తరించింది. ఇలా వలసలు పోయి స్థిరపడిన దేశాలకు యూరప్ నుండి పరిశ్రమలు కూడా తరలివెళ్ళాయి. బ్రిటన్ ఈ కొత్త ప్రాంతాల నుండి దిగుమతులకు తన దేశంలో అవకాశాలు కల్పించింది. దానితోబాటు తన దేశం నుండి ఈ దేశాలకు పెట్టుబడిని ఎగుమతి చేసింది. ఇలా ఇతర దేశాలకు వలస పోయి ఆక్రమించుకుని పెట్టుబడిదారీ వ్యవస్థను విస్తరించడాన్ని "సెటిలర్ కొలోనియలిజం" అని అంటాం.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని జగన్నాధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కందుకూరి ఎల్లయ్య తల్లి కందుకూరి లచ్చమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఊకల్లు గ్రామానికి చెందిన ముడికె యాకయ్య తండ్రి ముడికె ఉప్పలయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, బందన పెల్లి గ్రామానికి చెందిన గుగులోత్ గోలియా మంగళవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఏకే తండా గ్రామ పార్టీ అధ్యక్షులు వీర్యనాయక్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కిందపడి హాస్పిటల్లో చికిత్స పొంది అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా వీర్య నాయక్ ను మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ముఖ్య నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, మాందాటి సుదర్శన్ రెడ్డి, మద్దెల వెంకన్న, బొమ్మెర బోయిన కళ్యాణ్ గౌడ్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి, పాల శీను, రవి, రావుల వెంకటరెడ్డి, బంధనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కిషన్, డెక్క బాబు, రమేష్, జగన్నాధపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు హరిలాల్, బద్దం రంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కందుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని వినతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని టీపిసిసి అధికార ప్రతినిధి తెలంగాణ పిఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ హర్షవర్ధన్ రెడ్డిని కలసి వారి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందిస్తూ 2008 కాగానే మీ 1998 డిఎస్సీ వాళ్లకు జాబ్స్ ఇప్పించే పూచి నాది. నేను ఎమ్మెల్సీ గా పోటీ చేయబోతున్నాను నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బ్రాహ్మదేవర వెంకన్న ఖాసీం సతీష్ రమేష్ వేణు ప్రతాపని శ్రీను తదితర క్వాలిఫైడ్ అభ్యర్థులు పాల్గొన్నారు.



# డిస్మిస్‌ను వెంటనే ఎత్తివేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ.జైగౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఇప్పటికే డిస్మిస్ చేసిన పదిమంది కానిస్టేబుల్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి ప్రభుత్వం డిస్మిస్ ని ఎత్తివేయాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మొన్న 37 మందిని సస్పెండ్ చేశారు. ఆ సస్పెన్షన్ ఎత్తివేయాలి. పదిమందిని, శాశ్వతంగా ఉద్యోగంలో తొలగించారు. వారి డిస్మిస్ వెంటనే ఎత్తివేయాలి. పోలీసు ఉద్యోగంలో వెట్టిచాకిరికి పనులు చేపియోద్దని తమ సమస్యలుపరిష్కరించాలని, ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని కోరిన పోలీసు కుటుంబాలను, కర్కశంగా అరెస్టు చేసి డిస్మిస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఎన్నికల సమయంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోలీసుల బాధలు తెలుసు అని, ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పోలీసులను డిస్మిస్ చేయడాన్ని తెలంగాణ సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. సాధారణంగా పోలీసు కుటుంబాలన్నీ బహుజన కుటుంబాలే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుజన కుటుంబాలు అంటే చిన్న చూపా. తక్షణమే పోలీసులను విధుల్లోకి తీసుకొని, ఒకే రాష్ట్రం ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## రైతే రాజు ముఖ్యమంత్రి ధ్యేయం

### రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు.. చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి......**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రైతు సంక్షేమ కమిషన్ దేశానికే ఆదర్శంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఉపయోగపడుతుందని రైతు దేశానికి రాజు కావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేశారు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ కమిషన్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏర్పాటు కాలేదని అన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పని చేస్తుందన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమ కమిషన్ విధి విధానాలు ఇంకా పూర్తిస్థాయిలో రూపొందలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడితోపాటు ఏడుగురు సభ్యులను ప్రభుత్వం నియమించిందని అన్నారు. తనను రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన నియామకని సహకరించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తన శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వందనపు వెంకటేశ్వర్లు,సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, డైరెక్టర్లు రామచంద్రు, రవీందర్ రెడ్డి,యాకయ్య, బిక్షం రెడ్డి, మాజీదు, పొలేపాక రామచంద్రు మాజీ సర్పంచ్ మిర్యాల జనార్ధన్, పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వేములపల్లి,అక్షిత న్యూస్:**

పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాదూరు కిరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మొల్కపట్నం గ్రామానికి చెందిన పాలకూరి లక్ష్మమ్మకు రూ 14 వేలు, వల్లమల్ల బాలయ్యకు రూ 44వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పేరెల్లి నగేష్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయనిది వరంలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రెముడాల కరుణాకర్,బొడ్డు జానకి రాములు, బొమ్మగాని మంగమ్మ, లింగయ్య, గోపాల్, సైదులు, నాగయ్య, వెంకన్న, లక్ష్మయ్య, మిన్నయ్య,మస్తాన్, పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా నేలకొండపల్లిలో రక్తదాన శిబిరం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని నేలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిభిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్యతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 735 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీసర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ ఎస్సై పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కొమ్మూరి



**చేర్యాల అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని కడవేరుగు బ్రిడ్జ్ నిర్మాణ పనులను జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. గత బిఆర్ఎస్ హయాంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలో అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి విన్నవించామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**సూర్యాపేట,అక్షితప్రతినిధి:**

సూర్యాపేటజిల్లాకేంద్రంలోనిసైనిక్ అకాడమీ ఇన్ స్టిట్యూట్ లో మంగళవారం నాయి బ్రాహ్మణుల కుల దైవం ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టిపర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధన్వంతరి స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని,వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగం ధన్వంతరి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# విరాట్ పోస్టులు నాకు చూపించేవి కాదు

## ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్



**అక్షిత ప్రతినిధి :**

భారత స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ గురించి ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఇద్దరూ ఎంతో మంచి స్నేహితులమైనప్పటికీ ఒకప్పుడు వీరిద్దరి మధ్య కోల్డ్ వార్ నడిచినట్లు తెలిపాడు. ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున వీరిరువురూ ఆడుతున్న సంగతి తెలిసిందే. అయితే, కోహ్లీ తనను ఇన్ స్టా గ్రామ్ లో బ్లాక్ చేసిన సందర్భాన్ని మ్యాక్స్ వెల్ గుర్తుచేసుకున్నాడు. "విరాట్ పోస్టులు నాకు చూపించేవి కాదు. ఓ సారి ఇదే విషయాన్ని నేరుగా అతన్నే కలిసి నన్ను బ్లాక్ చేశావా అని అడిగాను. నువ్వు నన్ను ఎగతాళి చేయడం నాకు నచ్చలేదు అందుకే చేశా అని కోహ్లీ సమాధానం ఇచ్చాడు. దానికి నేను మంచి పని చేశావ్ నిజంగా నేను నీతో అలా ప్రవర్తించి ఉండకూడదు అని సారీ చెప్పాను. అయితే నేను ఆర్సీబీకి వెళ్తున్నప్పుడు నాకు మెసేజ్ చేసి జట్టులోకి స్వాగతం పలికిన మొదటి వ్యక్తి కోహ్లీనే. ఐపీఎల్ కి ముందు శిక్షణా శిబిరానికి నేను వచ్చినప్పుడు ఇద్దరం కలిసి చాలా మాట్లాడుకునేవాళ్లం. అలా మంచి స్నేహితులమయ్యాం" అని మ్యాక్స్ వెల్ తెలిపాడు. 2017లో భారతత్ జరిగిన టెస్టు సిరీస్ లో మ్యాక్స్ వెల్ కోహ్లీని ఆటపట్టించాడు. రాంచీ టెస్టు తొలి రోజు ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో కోహ్లీ భుజానికి గాయమైంది. అదే సమయంలో ఆస్ట్రేలియా జట్టు ఫీల్డింగ్ కు వచ్చిన సమయంలో మ్యాక్స్ వెల్ తన భుజాన్ని పట్టుకుని విరాట్ ను అనుకరించే ప్రయత్నం చేశాడు. దానికి విరాట్ కు కోపమొచ్చి ఇన్ స్టాగ్రామ్ లో అతడిని బ్లాక్ చేశాడు. ఇప్పుడు వీరిద్దరూ మంచి స్నేహితులు.

# మ్యాచ్‌లో ఓటమి తర్వాత రిటైరవ్వడమే సరైనదని గ్రహించాను : మాథ్యూ వేడ్

**అక్షిత ప్రతినిధి :**

ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ మాథ్యూ వేడ్ మంగళవారం అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టీ20 ప్రపంచకప్ 2024 సూపర్-8లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి చెందడంతో తన కెరీర్ ముగిసిందని గ్రహించినట్లు మాథ్యూ వేడ్ చెప్పాడు. 13 ఏళ్ల పాటు ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వేడ్ 225 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. 36 ఏళ్ల మాథ్యూ వేడ్ మూడు టీ20 ప్రపంచ కప్‌లలో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2021లో ఆస్ట్రేలియా మొదటిసారి %u%20 ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకుంది. మాథ్యూ వేడ్ ఆ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. మాథ్యూ వేడ్ మాట్లాడుతూ.. 'ఈ ఏడాది %u%20 ప్రపంచకప్‌లో సూపర్-8 రౌండ్‌లో భారత్‌పై మ్యాచ్‌లో 24 పరుగుల తేడాతో ఓడిపోవడంతో నా కెరీర్ ముగిసిందని ఆ క్షణం నేను గ్రహించాను. అదొక ఎమోషనల్ మూమెంట్. నేను ఈ జట్టులో ఆడటం.. సంవత్సరాలుగా నేను నిర్మించుకున్న సంబంధాలను ఆస్వాదించాను. ఈ గ్రూప్, కోచింగ్ స్టాఫ్‌తో చాలా అనుబంధాన్ని అనుభవించాను. భారత్‌తో జరిగిన ఓటమి నేను కూర్చుని నా కెరీర్‌ను ప్రతిబింబించే క్షణం.. మొత్తం విషయం గురించి కొంచెం భావోద్వేగంగా ఆలోచించాను. గత కొన్నేళ్లుగా నేను మంచి ప్రదర్శన కనబరిచాను. జట్టును నిర్మించిన విధానంలో నేను ఫినిషింగ్ పాత్రను పొందానని పేర్కొన్నాడు. మాథ్యూ వేడ్ తన వారసుడిగా జోష్ ఇంగ్లిస్ సరైన ఎంపిక అని పేర్కొన్నాడు. ఆ టోర్నీ తర్వాత జోష్ ఇంగ్లిస్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా రావడానికి సరైన సమయం వచ్చిందని వేడ్ చెప్పాడు. ఇంగ్లీష్ రావడానికి సరైన సమయం వచ్చింది. ఇటీవల కాలంలో అతడు ఏం చేశాడో తెలుసు.. అతడు జట్టులో పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఆస్ట్రేలియాకు టాప్ నుండి మిడిల్ ఆర్డర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాడు కావాలి. ఇంగ్లీష్ ఏదైనా స్థానం ఇష్టపడుతాడు. ఇప్పుడు ఇంగ్లీషుకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నాడు. మాథ్యూ వేడ్ ఆస్ట్రేలియాలో దేశీవాళీలో ఆడటం కొనసాగిస్తాడు. ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్‌లో పాల్గొంటాడు. ఆస్ట్రేలియాతో కోచింగ్ జర్నీ కూడా ప్రారంభించనున్నాడు. పాకిస్థాన్‌తో స్వదేశంలో జరిగే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో కోచింగ్ స్టాఫ్‌లో వేడ్‌కు చోటు కల్పించారు.

# వాంఖడేలో మొదటి రోజు ఎవరికి అనుకూలం

**అక్షిత ప్రతినిధి :**

భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా.. చివరి మ్యాచ్ నవంబర్ 1 నుంచి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే.. ఈ సిరీస్‌ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్.. క్లీన్ స్వీప్ పై కన్నేసింది. మరోవైపు.. చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా చూస్తోంది. కాగా.. సిరీస్ స్కోర్‌లైన్ ఎలా ఉంటుందనేది సిరీస్ చివరి మ్యాచ్ నిర్ణయిస్తుంది. ఇదిలా ఉంటే పిచ్ ఎలా ఉంటుందో మూడో టెస్టుకు సంబంధించిన రిపోర్ట్ బయటకు వచ్చింది. ఇక్కడ ర్యాంక్ టర్నర్ పిచ్ ఉండదని, దానిపై స్పిన్నర్లకు టర్న్ వస్తుందని.. అయితే మొదటి రోజు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని నివేదికలలో పేర్కొన్నారు. బెంగళూరులో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలిస్తే.. పూణెలో స్పిన్నర్లకు అనుకూలించింది. అయితే ముంబైలో వాతావరణం కాస్త భిన్నంగా ఉండవచ్చు. సోమవారం బీసీసీఐ చీఫ్, పిచ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్.. ఎలైట్ ప్యానెల్ క్యూరేటర్ తపోష్ ఛటర్జీతో పాటు ముంబై వాంఖడే స్టేడియం క్యూరేటర్ రమేష్ మముంకర్ కలిసి పిచ్‌ను సమీక్షించారు. "ఇది స్పోర్టింగ్ ట్రాక్ అవుతుంది. ప్రస్తుతం పిచ్‌పై కొంత పచ్చిక ఉంది. ఈ వికెట్ మొదటి రోజు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే రెండవ రోజు నుండి స్పిన్నర్లు టర్న్ పొందడం ప్రారంభిస్తుంది" అని తెలిపారు. చివరిసారిగా 2021 డిసెంబర్‌లో ఇరు జట్ల మధ్య ఇక్కడ టెస్టు మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో భారత్ 372 పరుగుల తేడాతో గెలుపొందింది. అయితే ఆ మ్యాచ్‌లో మొదటి రోజు నుండి స్పిన్నర్లకు సహకరించింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు మాత్రమే చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 276/7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ జట్టు 167 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అజాజ్ పటేల్ ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. మరోవైపు.. టీమిండియా బౌలర్ అశ్విన్ 42 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు.



# వెలవెలబోతున్న నిర్మాణ రంగం

**ధరల పెరుగుదలలో**
**దేశంలోనే ఆఖర్లో**
**ప్రధాన నగరాలతో పోల్చితే**
**డిమాండ్ అంతంతే**
**ప్రాప్‌టైగర్ తాజా నివేదికలో వెల్లడి**
**దేశీయ నిర్మాణ రంగాభివృద్ధిలో**
**సుమారు దశాబ్దకాలంపాటు**
**హైదరాబాద్‌ది ప్రత్యేక పాత్ర.**

అయితే ఇప్పుడు సీన్ రివర్సైంది. దాదాపు ఏడాది కాలంలో అంతా తారుమారైపోయింది. అవును.. ఇండ్ల అమ్మకాల్లేక నగర రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీ కుదేలైంది మరి. ఏ నివేదిక చూసినా ఇప్పుడు కనిపిస్తున్నదిదే.తాజాగా ప్రాప్‌టైగర్ విడుదల చేసిన రిపోర్టులోనూ అదే వెల్లడైంది. డిమాండ్ లేకపోవడంతో సగటు ఇండ్ల ధరల పెరుగుదలలో దేశీయ ప్రధాన నగరాల్లో హైదరాబాద్ ఆఖర్లో నిలబడాల్సి వచ్చింది.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నిర్మాణ రంగం నత్తనడకన సాగుతున్నది. క్రయవిక్రయాల్లో మునుపెన్నడూ చూడని స్తబ్ధత నెలకొన్నది. అటు ఆఫీస్.. ఇటు హౌసింగ్ మార్కెట్ రెండూ వెలవెలబోతుండగా, ఈ పరిస్థితులపై వస్తున్న విశ్లేషణలు మరింత ఆందోళనకరంగా నిలుస్తున్నాయిప్పుడు. ఈ క్రమంలోనే ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ ప్రాప్‌టైగర్.. హైదరాబాద్‌సహా దేశంలోని 8 ప్రధాన నగరాల్లో సగటున పెరిగిన ఇండ్ల ధరలపై తాజాగా ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో హైదరాబాద్ అట్టడుగు స్థానానికి పడిపోయింది. గత ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో పోల్చితే ఈ ఏడాది ఇదే వ్యవధిలో చదరపు అడుగు ధర సగటు పెరుగుదల సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. కేవలం 7 శాతం పెరిగినట్టు ప్రాప్‌టైగర్ రిపోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ మినహా మిగతా ఏడు నగరాల్లో ధరల పెరుగుదల గడిచిన ఏడాది కాలంలో సగటున రెండంకెల స్థాయిలో ఎగబాకడం గమనార్హం. గరిష్ఠంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 57 శాతం పెరుగుల కనిపించడం విశేషం.

## మందగమనంలోకి..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధానంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో జోరు కనిపించింది. దాదాపు పదేండ్లపాటు ఈ ఉత్సాహం కొనసాగింది. అయితే గత ఏడాది చివర్లో రాష్ట్రంలో అధికారం మారడం, ఆ తర్వాత కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ఇతరత్రా పరిస్థితులతో ఒక్కసారిగా నిర్మాణ రంగంలో మందగమనం ఆవరించిందని రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీ నిపుణులు గట్టిగా చెప్తున్నారు. నిజానికి ఇప్పుడు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో కనిపిస్తున్న జోష్ కంటే గతంలో హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలకున్న క్రేజే ఎక్కువ. గత ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో వ్యాపార, పారిశ్రామిక రంగాలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. దీంతో ఉద్యోగ-ఉపాధి అవకాశాలూ పెరిగాయి. ఇది నిర్మాణ రంగ పరిశ్రమ బలోపేతానికి దోహదం చేసింది. కానీ ఇప్పుడు మార్కెట్‌లో వ్యాపార కార్యకలాపాలు తగ్గిపోవడం, పెట్టుబడులు కూడా అంతంతమాత్రంగానే ఉండటం, ద్రవ్యోల్బణం, అధిక వడ్డీరేట్లు.. ఈ ప్రభావాలకుతోడు రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు సైతం రియల్ ఎస్టేట్ వృద్ధిని చిదిమేస్తున్నాయన్న అభిప్రాయాలు సంబంధిత వర్గాల నుంచి బలంగా వ్యక్తమవుతున్నాయి.

## కానరాని పండుగ కళ

వినాయక చవితి మొదలు 5 నెలలపాటు ఏటా రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో పండుగ కళ సంతరించుకుంటుంది. దాంతో నిర్మాణ రంగ అనుబంధ రంగాలూ కళకళలాడుతూంటాయి. ముఖ్యంగా దసరా, దీపావళికి ఇండ్ల అమ్మకాలు భారీగానే నమోదవుతాయని, కానీ ఈసారి ఆ పరిస్థితులు కనిపించట్లేదని రియల్టర్లు అంటున్నారు. దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రియల్ మార్కెట్ లేవకపోవచ్చనే అనుమానాల్ని వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోతామని, ఇప్పటికే కట్టిన ఇండ్లు, ఫ్లాట్లు అలాగే ఉండిపోతున్నాయని, వాటిని అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్నామని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మొత్తానికి హైదరాబాద్ రియల్టీకి ఇంకొంత కాలం గడ్డుకాలమేనని చెప్పక తప్పని పరిస్థితి ఉందంటున్నారు.

## హైడ్రా ఎఫెక్ట్

కొనుగోలుదారుల్లో ముఖ్యంగా హైడ్రా భయాలు బాగా పెరిగిపోతున్నాయని, అందుకే అంతా వెనకడుగు వేస్తున్నారని నగరంలోని మెజారిటీ రియల్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారిప్పుడు. ప్రధానంగా ఎగువ మధ్యతరగతి కస్టమర్లు ఇండ్ల కొనుగోళ్లను వాయిదా వేసుకున్నట్టు చెప్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో సొంతింటి కల అనేది సగటు మనిషికి జీవితకాల స్వప్నమని, ఇంటి కోసం ఉన్నదంతా అమ్ముకొనైనా, జీవితాంతం కష్టపడటానికైనా సిద్ధపడుతారని ఇండస్ట్రీ గుర్తుచేస్తున్నది. హైడ్రా ఎఫెక్ట్‌తో మార్కెట్‌పై అపనమ్మకాలు ఏర్పడ్డాయని, ఎక్కడ ఏది కొంటే.. ఎవరొచ్చి కూలగొడుతారేమోనన్న భయాందోళనల్లో ఇప్పుడు కొనుగోలుదారులు పడ్డారని రియల్టర్లు వాపోతున్నారు. అందుకే ఇండ్ల కొనుగోళ్లకే దూరం జరుగుతున్నట్టు వారంతా చెప్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# హైబ్రిడ్ వాహనాలకే గిరాకీ

**ఈవీలను మించి దేశీయంగా డిమాండ్**
**ప్రీమియం మోడళ్లకూ ఆదరణ: సర్వే**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వాహన వినియోగదారులు పూర్తిగా విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) కంటే బహుళ ఇంధన వినియోగ సామర్థ్యం వున్న హైబ్రిడ్ వాహనాల కొనుగోళ్లకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్టు ఓ తాజా సర్వేలో తేలింది.'షిఫ్టింగ్ గేర్స్: అండర్‌స్టాండింగ్ ప్యాసింజర్ వెహికిల్ మార్కెట్ ట్రెండ్స్' పేరిట గ్రాంట్ థోంటన్ భారత్ నిర్వహించిన ఈ సర్వేలో 40 శాతం మంది హైబ్రిడ్ వాహనాలపట్ల ఇష్టాన్ని కనబరిస్తే, 17 శాతం మంది మాత్రమే ఈవీలపట్ల ఆసక్తిని ప్రదర్శించడం గమనార్హం. ఇక ప్రీమియం మోడళ్లకు 85 శాతం మంది మోజు చూపడం విశేషం. దేశవ్యాప్తంగా 3,500 మంది ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోగా.. ప్రస్తుత ఈవీ ట్రెండ్‌కు భిన్నంగా ఫలితాలు రావడం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది.మరోవైపు ఇప్పటికీ 34 శాతం మంది పెట్రోల్ ఆధారిత వాహనాలనే కావాలంటుండటం గుర్తించదగిన అంశంగానే నిలుస్తున్నది. కాగా, దేశవ్యాప్తంగా ఈవీల వినియోగానికి సరిపడా మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడం, చార్జింగ్ స్టేషన్లు అక్కడక్కడానే కనిపిస్తుండటం, ప్రోత్సాహకాలు కూడా పెద్దగా ఉండకపోవడం వల్లే ఎక్కువ మంది ఈవీలను కొనేందుకు ముందుకు రావడం లేదన్న అభిప్రాయాలు సర్వేలో వ్యక్తమయ్యాయి. రెండు అంతకంటే ఎక్కువ ఇంధన వనరుల (పెట్రోల్, డీజిల్, గ్యాస్, సీఎన్‌జీ, బ్యాటరీ) వాడకం ద్వారా నడిచే వాహనాలనే హైబ్రిడ్ వెహికిల్స్‌గా పేర్కొంటున్న విషయం తెలిసిందే.



# టపాకుల వ్యాపారులమంతా కలిసి ఒకే చోట వ్యాపారం చేస్తాం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అధికారులు సూచించినట్లుగా ఎస్వీ డిగ్రీ కళాశాలలో టపాకుల వ్యాపారులమంతా కలసి ఒకే చోట వ్యాపారం నిర్వహిస్తామని పట్టణానికి చెందిన టపాకుల వ్యాపారులు బోనగిరి రవికుమార్, యామ రవి కిరణ్ లు అన్నారు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొదట మేము ఆరుగురము వ్యాపారులము గతంలో నిర్వహించినట్లుగా పాత నవత ట్రాన్స్పోర్ట్ లో వ్యాపారం నిర్వహిద్దామన్న మాట వాస్తవమని అనంతరం అధికారుల సూచనల మేరకు తాము కూడా ఎస్వీ కళాశాలలో టపాకుల వ్యాపారం చేసేందుకు సిద్ధమయ్యామన్నారు. కొందరు తామంతా కలసి అధికారులకు ముడుపులు ఇచ్చామని అందుకే అధికారులు మాకు సహకరిస్తున్నారనీ అంటూ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. మేము ఏ ఒక్క దుకాణదారుడు నుంచి డబ్బులు వసూలు చేయలేదని మేము అధికారులకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని మాపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో దీపావళి సందర్భంగా నిర్వహించే టపాకుల వ్యాపారంలో ఎలాంటి అధిక ధరలకు అమ్మేది లేదని రాష్ట్రవ్యాప్తంగా ఏ ధరలు ఉంటే ఇక్కడ కూడా అవే దరలు ఉంటాయని ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలన్నారు. మిగతా టపాకుల దుకాణదారులు మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులపై నిందలు వేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరూ కలసి ఒకరికి ఒకరు సహకరించుకుంటూ వ్యాపారం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దుకాణదారులు పాలవరపు నరసింహారావు, గుండా వెంకన్న, పివిఆర్ బేకరీ, స్వాతి పేపర్ మార్ట్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం శభాష్ గూడం గ్రామంలో గత ఐదు రోజుల క్రితం గాడి పెల్లి మనోజ్ ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, వమ్మూరి వెంట ఉన్న వారిలో జిల్లా, మండల, మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వేంకటేశ్వర స్వామి నీ కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకున్నారు.మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాధాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ,మనవడి పురిటి వెంట్రుకలు శ్రీవారికి సమర్పించడం జరిగిందన్నారు.తన వివాహం సైతం తిరుమలలో జరగటం తన అదృష్టం అని అన్నారు.

# నేను రాను బిడ్డ సర్కారు దవాఖానకు








## పేద ప్రజలకు శాపంగా మారిన సర్కారు దావాఖాన

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పాలన పుణ్యమా అని మళ్లీ..నేను రాను బిడ్డ సర్కారు దవాఖానానకు అనే రోజులు పునరావృతం అయ్యాయని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. ఓపీ, ఏఎన్సీ చెకప్స్, ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులు, డయాగ్నోస్టిక్ సేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. ఏఎన్సీ పర్సంటేజీ ఎంత ఉంది? టీబీ శాంపిల్స్ తీసుకుంటున్నారా? టీబీ రోగులకు డబ్బులు పడుతున్నాయా..లేదో వివరాలు అడిగి తెలుసుకుంటూనే ఇంకేమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రోగులను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి చికిత్స అందిస్తున్నారనే విషయాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య సిబ్బంది, అధికారులతో మాట్లాడుతూ నిరంతరం అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని వైద్య అధికార సిబ్బందిని ఆదేశించారు. దవాఖానలో మందులు లేవనే మాట రావొద్దని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ ప్రాంత ప్రజలకు ఏకైక ప్రభుత్వ సదుపాయం కాబట్టి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులందరూ హాస్పిటల్ సౌకర్యాలు పెంచాలి అన్నారు. ఇవాళ రెండు నెలల నుంచి గైనిక్ డాక్టర్ లేకపోవడం వలన కనీసం డెలివరిలు కానీ పరిస్థితి నెలకొంది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని, కెసిఆర్ కిట్లు లేవు..ఉన్న డాక్టర్స్ ను తొలగించారు... కావాల్సిన మందులు లేవు.డెలివరి కోసం వస్తారు..కాబట్టి ఉన్న సదుపాయాలు మంచిగా చేసుకోవడానికి కావాల్సినా డాక్టర్స్ ఇంత మంది శాంక్షన్ చేశారు.. ఎంత మంది ఉన్నారు..ఉన్న దానిలో టెంపరరీ ఎంత, పర్మినెంట్ ఎంత..టెంపరరీలో కాంట్రాక్టు ఆయిట్ ఓటసోర్సింగ్ ఎంత అన్న వివరాలు లెక్కలు ఇప్పుడు తెలుసుకోవడం జరిగింది..కాబట్టి వారందరిని కూడా రిక్యూర్ మెంట్ చేయాల్సిన అవసరం ఉంది..వైద్య విధానం పరిషత్ కమిషన్ తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పుల్లం పల్లి కరుణాకర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏ మల్లేశం , పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, చైర్పర్సన్ స్వరూపం రాణి, మరియు మండల , గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్







## పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

## ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ–విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ధి పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఆధార్లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

## దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం

## అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు


**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**

నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్స్టేషన్లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్లైన్, పేపర్ హెడ్లైన్ మారినయన్నారు.గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని హరీష్రావు పిలుపునిచ్చారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA







# సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే.. నటనకు ఫిదా...

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అలాంటి వార్తలపై నయన మండిపాటు

హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.





# ఖలేజా గురించి మాట్లాడితే గొడవపడేవాడిని : విజయ్ దేవరకొండ

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు.ల




# దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్

కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్‌లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్‌లో " సిద్దులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.

# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



# ఇందిరా మహిళా శక్తి స్కీం యూనిట్ల పరిశీలన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరా మహిళా శక్తి స్కీం యూనిట్లను స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా శక్తి పథకంలో భాగంగా స్టేట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రసన్న కుమార్ మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కుట్టు యూనిట్స్, మహిళల సంబంధించిన బోటేక్ షాపులను మహిళా శక్తికి సంబంధించిన యూనిట్స్ ని డిస్టిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ టిఎంసి బక్కయ్య పర్యటించి పరిశీలించారు. మహిళలతో యూనిట్ నిర్వహణ, వ్యాపారం తదితర వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, టాటా ఏంటి ఆపరేటర్ సతీష్ కుమార్, ఆర్పీ జె.చంద్రకళ పాల్గొన్నారు.

# రూ.80 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు





## బౌరంపేటలో పనులకు శ్రీకారం

## ఎమ్మెల్యే కేపి వివేకానంద

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ నాచారం సునీత మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపి.వివేకానంద్, దుండిగల్ మున్సిపల్ చైర్ పర్సన్ శంబీపూర్ కృష్ణవేణి క్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లేశ్వరరావు ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సలహాదారులు కామేశ్వర్ రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, శ్యామ్, బాబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనపై బీసీ కుల సంఘాల సమావేశం..జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



సమగ్ర కులగణన సర్వే నవంబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అవుతున్న సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని అన్ని బీసీ కుల సంఘాలతో అక్టోబర్ 30న ఉదయం 11 గంటలకు ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వేలో భాగంగా నవంబర్ 4న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలకు వస్తున్నటువంటి బీసీ కమిషన్ కు బీసీ సమస్యలపైన బీసీ కుల సంఘాలుగా విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# రక్తదానం...మహాదానం

## సురక్ష హాస్పిటల్ ఔదార్యం డాక్టర్ విష్ణుకాంత్




**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

రక్తదానం మహాదానమని సురక్ష హాస్పిటల్ డాక్టర్ విష్ణుకాంత్ అన్నారు. ఆపత్కాలంలో ఆపన్న హస్తంలా రక్త దానం ఉపయుక్తంగా ఉంటుంద న్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ లో సురక్ష హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ విష్ణుకాంత్ ఆధ్వర్యంలో తన పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఒక రోగికి అత్యవసర సమయంలో తన ప్రాణాన్ని కాపాడిన వాళ్ళమవుతారన్నారు. కాబట్టి ఇలాంటి సమయాల్లో యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి తమ వంతు సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సాయికుమార్, తిరుపతి, వంశీ, ప్రసాద్, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌తో క్రీడకారులు వంశీ, హరికృష్ణల భేటీ





## ఇరువురిని అభినందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మొడెం వంశీ కలిసారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున బంగారు పతకం సాధించిన భద్రాచలంకు చెందిన వంశీ తనకు వచ్చిన పతకాన్ని సిఎంకు చూపారు. ఇటీవల జరిగిన సౌత్ ఆఫ్రికా కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ లో వంశీ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా వంశీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెంటాల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు వచ్చిన మెడల్స్‌ను సిఎంకు చూపగా ఆయన అభినందించారు.

# మా పెళ్లికి వచ్చి ఆశీర్వదించండి

## సిఎం రేవంత్‌ను కలిసి శుభలేఖ అందించిన కిడాంబి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కిడాంబి శ్రీకాంత్.. తన వివాహానికి హాజరు కావాలని ఆహ్వానించారు. శ్రీకాంత్ కాబోయే భార్య శ్రావ్య వర్మ సైతం వెంట ఉన్నారు. తన వివాహానికి హాజరై ఆశీర్వదించాలని కిడాంబి శ్రీకాంత్, శ్రావ్య వర్మ జంట సీఎం రేవంత్ రెడ్డికి పెళ్ఇ పత్రిక అందించి ఆహ్వానించారు. తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ గతంలో బ్యాడ్మింటన్ లో ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకు సాధించాడు. అంతర్జాతీయంగా పలు టోర్నీల్లో విజేతగా నిలిచి సత్తా చాటాడు. 2018లో పద్మశ్రీ పురస్కారంతో భారత ప్రభుత్వం శ్రీకాంత్ ను సత్కరించింది. 2015లో అర్జున అవార్డు దక్కించుకున్నారు. బ్యాడ్మింటన్ స్టార్ కిదాంబి శ్రీకాంత్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్నాడు. ఆగస్టు నెలలో నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుకలో ఇరువురి కుటుంబాలతో పాటు సన్నిహితులు హాజరయ్యారు. బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ సినీ పరిశ్రమకు చెందిన ఓ అమ్మాయిని వివాహం చేసుకోబోతున్నాడు. ఆమె మరెవరో కాదు డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మేనకోడలు శ్రావ్య వర్మ. ఆమె ఫ్యాషన్ డిజైనర్‌గా చేస్తున్నారు. టాలీవుడ్‌లోనూ పలువురు నటీనటులకు కాస్ట్యూమ్ డిజైనర్ గా, నిర్మాతగానూ శ్రావ్య వర్మ వ్యవహరించారు. అక్కినేని నాగార్జున, విజయ్ దేవరకొండ, వైష్ణవ్ తేజ్ లాంటి స్టార్స్ సహా పలువురికి పర్సనల్ స్టైలిస్ట్ గా చేశారు. కీర్తి సురేష్ నటించిన గుడ్ లక్ సఖి సినిమాకు శ్రావ్య వర్మ నిర్మాతగా వ్యవహరించారు.

# స్పెషల్ కమీషనర్‌కు వెల్కమ్ గ్రీటింగ్స్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ డా.ఎస్ హరీష్ పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు ఆధ్వర్యంలో వెల్కమ్ గ్రీటింగ్స్ పలికారు. డా. ఎస్ హరీష్ కు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సంఘం కోశాధికారి ఆజంఖాన్, బొమ్మపాల వెంకటయ్య, జాన్ షహీద్, మోసిన్ తదితరులున్నారు.

# రాజస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

**12మంది మృతి...40మందికి పైగా క్షతగాత్రులు**

**జయపుర, అక్షిత ప్రతినిధి :**

రాజస్థాన్ లోని సీకర్ జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సాలాసర్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు లక్షణ్‌గఢ్‌కు దాటిన తర్వాత ఒక కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగ్రాతులను లక్ష్మణ్ గఢ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సాలాసర్ నుంచి వస్తున్న బస్సు మధ్యాహ్న లక్ష్మణ్‌గఢ్ వద్ద అదుపుతప్పి ఒక కల్వర్ట్‌ను ఢీకొన్నట్టు జిల్లా ఎస్పీ భువన్ భూషణ్ తెలిపారు. 12 మంది ప్రాణాలు కోల్పోగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని, వారిని లక్ష్మణ్‌గఢ్, సీకర్ ఆసుపత్రుల్లో చేర్చామని చెప్పారు. కాగా, ఏడుగురు ప్రయాణికులు లక్ష్మణ్‌గఢ్‌లో మృతిచెందినట్టు ఎస్‌కే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మొత్తం 27 మంది పేషెంట్లు తమ ఆసుపత్రికి వచ్చారని, ఇద్దరు మార్గమధ్యంలోనే మృతిచెందగా, చికిత్స అందిస్తుండగా మరో ముగ్గురు ప్రాణాలు కోల్పాయారని తెలిపారు. ఏడుగురు పేషెంట్లను తదుపరి చికిత్స కోసం జైపూర్‌కు పంపుతున్నామని వివరించారు.

# కేన్ విలియమ్సన్ మూడో టెస్ట్‌కు సైతం దూరం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారత్‌తో మూడో టెస్ట్‌కు ముందు న్యూజిలాండ్‌కు బిగ్ షాక్ తగిలింది. కివీస్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ మూడో టెస్ట్‌కు సైతం దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని కారణంగా న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. గజ్జల్లో గాయం కారణంగానే బెంగళూరు, పూణేలో జరిగిన మొదటి రెండు టెస్టులకు సైతం కేన్ మామ దూరమయిన విషయం తెలిసిందే.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

మట్టి రోడ్లకు తావివ్వం



వార్త 8లో




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 30 అక్టోబర్ 2024 పేజీలు : 8


# సమగ్రాభివృద్ధి దిశగా నల్గొండ

## కలెక్టర్, ఎస్పీలతో కోమటిరెడ్డి

నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు.



వార్త 2లో



## టైజా ఆధ్వర్యంలో కొడారి వెంకటేష్‌కు సన్మానం

వార్త 8లో



## సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

వార్త 8లో

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి.. కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో

# విద్యుత్ సమస్యలు తలెత్తొద్దు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



## పకడ్బందీగా కుటుంబ సర్వే

వార్త 8లో

# విద్యుత్ సమస్యలు తలెత్తొద్దు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుండే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎస్పీడీసీఎల్ పర్యవేక్షిక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఇతర విద్యుత్తు అధికారులతో విద్యుత్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సమస్య లను అధిగమించేందుకు నల్గొండ పట్టణంతో పాటు, నల్గొండ గ్రామీణంలో అవసరమైన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా, విద్యుత్తు ఓవర్లోడ్ సమస్య లేకుండా చూసేందుకు అవసరమైన అదనపు ట్రాన్స్ఫార్మర్లను సైతం ఏర్పాటు చేయాలని, అలాగే ఎక్కడైనా అనుకోకుండా విద్యుత్ సమస్య తలెత్తితే తక్షణమే విద్యుత్తు సరఫరా చేసే విధంగా సంచార ట్రాన్స్ఫార్మర్లను సైతం సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఇందుకు అవసరమైన ఇతర సామాగ్రి, బడ్జెట్ పై అంచనాలు రూపొందించి తక్షణం తనకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలోనే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా వ్యక్తిగత విషయాలు, ఆరోగ్యపరమైన అంశాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తమ సమస్యలు తీర్చాలని కోరుతూ ప్రజలు మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు. విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ నవీద్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమగ్రాభివృద్ధి దిశగా నల్గొండ

## కలెక్టర్, ఎస్పీలతో కోమటిరెడ్డి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు.నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా సోమవారం బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖల మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సైతం మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్,ఎస్పీలతో వివిధ అంశాలపై చర్చించారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రాధా న్యతలు, తన శాఖ రోడ్లు భవనాల తో పాటు, ప్రస్తుతం ప్రాధాన్య కార్యక్రమాలైన ధాన్యం సేకర ణ, తది తర అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథ కాలను పకడ్బందీగా అమలు చేయడమే కాకుండా, అన్ని అంశా లలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్పీలకు చెప్పారు.

# క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

## -జిల్లా ఖజానా అధికారి నరసింహం

## -పిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



ఖమ్మం /అక్షిత బ్యూరో :

క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి సేవా భావంతో మెలగాలని జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎస్వీఎస్ నరసింహం కోరారు.జనగాం ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందిన నిరుపేద కుటుంబానికి చెందిన మాతంగి శ్రీపతికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందించిన రూ. 20వేల ఆర్థిక సాయం చెక్కును నరసింహం విద్యార్థికి అందజేశారు. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన దళిత కుటుంబానికి చెందిన మాతంగి వెంకటేశ్వర్లు సుశీల దంపతులు నిరుపేదలు రెక్కాడితే కాని డొక్కాడని ఈ కుటుంబానికి చెందిన శ్రీపతి చదువులో ముందు వరుసలో ఉండడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందడంతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ను ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ట్రస్టు వెంటనే స్పందించి ఆర్థిక సాయం -అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసింహం మాట్లాడుతూ విద్యార్జనకు సంబంధించి అందించే సాయం అత్యంత -అమూల్యమైందని అది ఎన్నో జీవితాలకు మార్గం చూపుతుందన్నారు. విద్యాభ్యాసనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుకాకూడదని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ట్రస్టు మరింత పురోగమించి భవిష్యత్తులో సేవా రంగంలోరాణించాలని నరసింహం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ తమ మనవరాలు కుంచకూరి పోశ్యసాయి జన్మదిన సందర్భంగా ఒక మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని దీనికి పోశ్య సాయి తల్లిదండ్రులు కుంచకూరి సతీష్ ఝాన్సీకుమారిలు దన్నుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ట్రెజరీ అధికారి కెఎడి సాగర్ పింఛన్ల సంఘం జిల్లా నాయకులు కృష్ణమూర్తి కె. వెంకటేశ్వర్లు ఎస్. పూర్ణచందర్రావు ట్రెజరీ సిబ్బంది ప్రసన్న విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి..కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు .మంగళవారం ఆమె తన చాంబర్లో ధాన్యం సేకరణపై అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఇతర అన్ని రకాల సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ చెప్పారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడమే కాకుండా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ఐకెపి, పిఎసిఎస్ అన్ని ఏజెన్సీలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయడం పూర్తి చేయాలని చెప్పారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులకు నియమించబడిన సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2023 -24 ఖరీఫ్ కష్టం మిల్లింగ్ రైస్, 2022-23 సిఎంఆర్ పై కలెక్టర్ సమీక్షించారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ఉన్నారు.



# మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని పేరుకేడు గ్రామానికి చెందిన గారె కమలాకర్ క్యాన్సర్ తో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ విషయం తెలుసుకుని మానవత్వ దృక్పథంతో కమలాకర్ కుటుంబానికి బియ్యం వంటేనూనె సహాయం అందించాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిది సురేందర్ రాథోడ్ కు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రోజు బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా పేద కుటుంబాలను ఆదుకున్నందుకు శ్రీని వాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నాయి బ్రాహ్మణుల కుల దైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం మిర్యాలగూడ సుందర్ నగర్ లోని నాయి బ్రాహ్మణ సంఘం ఆఫీసులో రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహతో కలిసి ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం అలగడప గిరిధర్ నాయి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులదైవమైన ధన్వంతరి జయంతిని ప్రతి సంవత్సరం జరుపుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణులందరూ కలిసిమెలిసి వుండి సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అందరి సహకారం ఉండాలన్నారు. నాయి బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ పెద్దలు, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, స్వామి,



వెంకట్, వెంకటయ్య, నెమ్మికంటి నరసింహ, వెంకన్న, శ్రీకాంత్, సత్యనారాయణ, నగేష్, వీరయ్య, కిట్టు, కిరణ్, సైదులు, లింగయ్య, పాండు, పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కొలువు దీరిన “ట్రస్మా”

## ట్రస్మా మిర్యాలగూడ డివిజన్, పట్టణ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి :**

ట్రస్మా మిర్యాలగూడ పట్టణ మరియు డివిజన్ నూతన కార్యవర్గాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. ట్రస్మా పట్టణ అధ్యక్షులుగా బొడ్డుపల్లి వరప్రసాద్, కార్యదర్శిగా ఓరుగంటి శ్యాంసుందర్, కోశాధికారిగా పాశం శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులుగా కందాళ శ్రీనివాసచారి, కార్యదర్శిగా కందిమల్ల దామోదర్, కోశాధికారిగా సాలెం వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీరామకవచం నాగరాజు, అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కుందూరు శ్యాంసుందర్రెడ్డి, ముక్కమాల రాంమోహన్, గాదె రవీందర్ రెడ్డి, రాములు, పోలగాని సాయి శ్రీనివాస్ లు నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎంపీడీవో పూజకు సన్మానం

## బదిలీపై వెళ్తున్న పూజకు పంచాయతీ కార్యదర్శులు సన్మానం



**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండల అభివృద్ధి అధికారి కె. పూజ గత తొమ్మిది నెలలుగా మునుగోడు ఎంపీడీవో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఆమెకు పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె విధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్చార్జి ఎంపీడీవో భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ స్వామి, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు చిత్రం రమేష్, జానకి రాములు, స్వామి, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పోలీసు అమరవీరుల సంస్మారణ వారోత్సవాల ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల మార్కెట్ యార్డులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అడిషనల్ డిజిపి ప్రసాద్ రావు ఏసిపి తిరుపతి రెడ్డి సిఐ సంజు ముదిగోండ సిఐ మురళి నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు రేగూరి హనుమంతరావు దోసపాటి శేఖర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజని ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ నేలకొండపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్,గట్టిగుండ్ల విజయ్ కోడి రెక్కలు వినోద్ బొమ్మగాని మధు భూక్య బాలాజీ సోమన సోమనబోయిన సాయి నవీన్ మహబూబ్ పాషా బచ్చలకూరి ఉదయ్ సాయి గడిపెల్లి నవీన్ బచ్చలకూరి వంశీ బచ్చలకూరి వీరబాబు చాలా మీసాల ఇంద్రజిత్తు నరేష్ తేజ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కొమ్మూరి



**చేర్యాల అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని నాగపురి పరిధిలోని గండికుంట లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. మొదట కడవేరుగు గ్రామంలోని జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మురవి, గ్రామ శాఖ అధ్యక్షుడు సిహెచ్ బాబు, మండల మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి.

**పొన్నాల గోపాల్ రెడ్డిటీజేఎస్ జిల్లా అధ్యక్షులు**

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ఏర్పడిన తరువాత తెలంగాణతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఎవరు అని వెతికితే ప్రొఫెసర్ కోదండరాం ప్రముఖంగా కనిపిస్తారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన ఉండి ప్రతిపక్ష నేతగా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిన నాయకుడు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాత్రమే, 2021 మే నెలలో కృష్ణ జలాల పరిరక్షణ పేరుతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయుటకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేచుటకు నల్గొండ జిల్లా కేంద్రం ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ మునుగోడు అక్కంపల్లి శ్రీశైలం స్వర్గం వరకు 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. ఆనాడే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ఓడిస్తాం అని చెప్పాము ఓడించాము.తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల సమూహాలు, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగానే పని చేస్తాము. తెలంగాణ జన సమితిని బలోపేతము చేయుటకు ఉద్యమకారులు ప్రజాస్వామ్యవాదులు వివిధ వర్గాల ప్రజలు తెలంగాణ జన సమితిలో చేరాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ కోరినారు. స్థానిక సంస్థలలో ఎన్నికలలో టీజేఎస్ పాల్గొంటుందని అన్నారు.ఈరోజు మునుగోడు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రారంభించి మాట్లాడినారు. రైతులకు రైతు భరోసా, ఉద్యోగులకు పెండింగ్ పడిన కరువు భత్యమును (5 %ణాూ% లను) వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదయ్య కట్ల జగన్నాథం, పప్పుల సుదర్శన్, పి రాములు తదితరులు పాల్గొన్నారు.



# తల్లితండ్రులదే ప్రధాన బాధ్యత

## -సామాజిక మార్గదర్శకులు వారే




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేటి మన సమాజంలో పాశ్చాత్య ధోరణి ప్రభావం పెరిగిన నేపథ్యంలో విచ్చలవడితనం నైతిక విలువల పతనం వ్యభిచారం వివాహ వ్యవస్థ చిన్నాభిన్నం నేరాలు ఘోరాలు విస్తృతం కావడం సామాజిక మధ్యమాల విష ప్రచారం వివాహ వేతర సంబంధాలు స్వలింగ సంపర్కాలు అసమానతలు పెరగడం కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుండటం నేపథ్యంలో దివ్య ఖురాన్ బోధనలు ప్రవక్త మహమ్మద్( స )జీవిత విధానం ఇస్లాం మౌలిక ధర్మాల గురించి ప్రస్తుత తరం విస్మరించిన ఫలితమేనని రాబోయే తరాల భవిష్యత్తు అంధ కారం కాకుండా ఉండాలంటే రేపటి భావిపరులైన పిల్లలను సన్మార్గంలో నటించాల్సిన అవశ్యకత నేడు ఎంతో ఉందని ఈ విషయంలో తల్లితండ్రులదే ప్రధాన బాధ్యత వారే సామాజిక మార్గదర్శకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో
నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లామీ హిందూ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇషరత్ బాను మాట్లాడుతూ మనదేశంలో పాశ్చాత్య సంస్కృతి వేగంగా ప్రబలిపోతున్న క్రమంలో మన విలువలు కూడా అంతే వేగంగా దిగజారి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు అల్లా అమానత్ వారిని సరైన దారిలో నడిపించాల్సింది ఆ పిల్లల తల్లిదండ్రులే అన్నారు. తల్లి పాదాల కిందనే స్వర్గం ఉందని చెప్పిన ఇస్లాం గురించి విష ప్రచారం జరుగుతుందని ఓవైపు మధ్యాపానం వ్యభిచారం మరోవైపు అమ్మాయిలు జన్మిస్తే వారిని ఆ వెంటనే సజీవంగా పూడిచి వేసే అనాగరిక సమాజంలో నైతిక విలువలు పునాది మీద పుట్టిన దే ఇస్లామన్నారు. ఏదైనా విషయం పిల్లలకు సులువుగా అర్థం కావాలంటే మెల్లమెల్లగా వారికి ఆ విషయాన్ని బోధించాలని ఇస్లాం తొలిదశలో మద్యపానం పై వెంటనే నిషేధం ప్రకటించక మద్యం సేవిస్తే నమాజు ఆచరించకూడదని వివరిస్తూ పూర్తిగా ఆ తర్వాత మద్యపానాన్ని నిషేధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇంతకుముందు ప్రసంగించిన వక్తలు ఈ విషయాన్ని చెప్పిన అంశాన్ని గుర్తుచేస్తూ మనమంతా ఈ విషయంలో సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ బుష్రా రెహమాన్ మాట్లాడుతూ నైతిక విలువల పెంపుదల విషయంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహితులు గా అన్ని విషయాలలో మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. టెక్నాలజీ సామాజిక మాధ్యమాల విష ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. జమాతే ఇస్లామీహింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ గజాల ఆతహర్ మాట్లాడుతూ దివ్య గ్రంథం ఖురాన్ లో అల్లా మానవులకు ఎలా జీవించాలి అనే విషయంపై స్వేచ్ఛ ఇచ్చాడని ఆ స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛను హరించ కుండా చూసుకోవాలన్నారు. నేటి సామాజిక రుగ్మతలకు ప్రధాన కారణం గ్రహించిన తల్లిదండ్రులు వాటి ప్రభావం తమ పిల్లలపై పడకుండా నిజమైన స్వచ్ఛ నైతిక తో కూడిన దనే విషయాన్ని వివరించాలన్నారు. ఇంద్రనగర్ జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షురాలు హుస్సేన్ బి తెలుగులో ప్రసంగిస్తూ నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే విషయాన్ని అనేక ఉదాహరణలతో వివరిస్తూ నైతిక విలువలు పడిపోతే మొత్తం సమాజం భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పిల్లల తల్లిదండ్రులు ఈ విషయంలో తమ పిల్లల కు మార్గదర్శకత్వం వహించాలని పిలుపునిచ్చారు. తొలుత ఖురాన్ పఠనం తో బహిరంగ సభ ప్రారంభమైంది. సభ అనంతరం నైతి కతే నిజమైన స్వేచ్ఛ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి షీల్డ్ సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. అధ్యక్షత వహించిన జమాత్ ఇస్లాం హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మాట్లాడుతూ నిజమైన స్వేచ్ఛ అంశంపై తాము నిర్వహించిన ప్రచారం అవగాహన సదస్సులు సరిపోవని ఇంకా చేయాల్సిన కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఇస్లాంపేట అధ్యక్షులు అప్సియా అంజుమ్ ఖాసిమా షాహిన్ సదఫ్ జాహెరా నుసరత్ ఫర్జానా నూర్జహాన్ నసీమ ఆరిఫా ఫాతిమా పాల్గొన్నారు.

# మన దగ్గరకు సహాయం కోరి వచ్చేవారికి తగు న్యాయం చేయాలి.

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

జాయింట్ కలెక్టర్ గా పూర్తి సేవలు అందించారని ,అతి తక్కువ సమయంలో ఎక్కువ కార్యక్రమాలను విజయవంతం చేశామని కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బదిలీపై జగిత్యాల్ జిల్లాకు వెళుతున్న సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ లత ఏ పనిలోనైనా నిర్ణయం త్వరగా తీసుకునే వారిని, సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా సూచనలు తెలిపే వారిని కలెక్టర్ అన్నారు .జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని, జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బదిలీపై వెళ్లడం తీరని లోటుని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల్లో మేడం పనిచేసిన తీరును వివరించారు. కింది స్థాయి ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా నిర్భయంగా తెలిపే వారిని కలెక్టర్ కొనియాడారు .కలెక్టరేట్లో ముందుగా వచ్చి పనులన్నీ పూర్తి చేసి ఒక మహిళ ఉద్యోగి అనే భావన లేకుండా రాత్రి వరకు పనిచేసి చివరకు వెళ్లే వారిని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు కొత్తగా వచ్చిన నాకు అన్ని విషయాలలో పూర్తి సహకారాన్ని అందించి మంచి సపోర్టుగా నిలిచారని కలెక్టర్ కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడకు బదిలీపై వచ్చినప్పుడు ఎన్నికలలో ముగ్గురు కలెక్టర్లతో పని చేయాల్సి ఉంటుందని తన తోటి ఉద్యోగులు తెలిపారని కానీ ఇక్కడ వచ్చాక కిందిస్థాయి సిబ్బందితో పనిచేసి ఎన్నికల సమర్థవంతంగా నిర్వహించామని జెసి తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఎన్నికలు అంత విజయవంతం కావడానికి సహకరించిన ఉద్యోగులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు, ధాన్యం కొనుగోలు, ఒకేసారి రావడం జరిగిందని సంబంధిత అధికారులు సమర్థవంతంగా పనిచేసే సహకరించారని ఆమె అన్నారు. అన్ని విషయాలలో జిల్లా కలెక్టర్ గారి పూర్తి సహకారం అందించారని అందువల్లనే ప్రతి పనిని సమర్థవంతంగా చేయగలిగామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మన దగ్గరకు సహాయం కోరి వచ్చే వారికి, న్యాయం జరిగేలా చూడాలని ,మనం ఎంత మంచిగా పని చేసామో, మన జీవితాలు కూడా అంత బాగుంటాయని, ఏ పని చేసిన మన మార్క్ కనపడేలా ఉండాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాఅధికారులందరూ తమ పూర్తి సహకారం అందించారని, అలాగే నాతోటి సిబ్బంది డ్రైవర్లు ,ఆ ఆఫీస్ అవార్డునట్లు, సీసీలు అధికారులను ఎన్నటికీ మరువలేనని, ప్రతి ఉద్యోగి కి బదిలీలు సర్వసాధారణమని, ఇంతకాలం తనకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది జాయింట్ కలెక్టర్ బిఎస్ లత లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సిపిఓ ఎల్ కిషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ జిల్లా కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెంట్ శ్రీనివాసరాజు, డిటి పద్మారావు, డిటిఓ రవికుమార్, డిఆర్డిఓ శిరీష, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్ కుమార్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, బీసీ అభివృద్ధి అధికారి అనసూయ, డి సి ఓ పద్మ, తాసిల్దార్లు ఎంపీడీవోలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఇజ్జగిరి చంద్రశేఖర్... జనగామ జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా బండ నాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్... నియమితులయ్యారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.
అనంతరం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూపార్టీ కార్యక్రమాల పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల నిరంతరం చురుకుగా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ జేయలని తెలిపారు. ఏవైనా కల్పితాలను, ప్రతి పక్ష పార్టీ ల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలియజేశారు. కాంగ్రెస్స్ పార్టీ రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని,అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తన ఎన్నికకు సహకరించిన అందరికీ ఇజ్జగిరి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



# బస్సులు ఆపాలంటూ ఎస్ఎఫ్ఐ ధర్నా

**మిర్యాలగూడ, అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఆపాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ నాయక్, కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వేలాది మంది విద్యార్థులు మారు మూల గ్రామాల నుండి వచ్చి చదువుతున్నారు. వారు సమయానికి స్కూల్ కు రావడానికి పోవడానికి వెళ్ళే సమయానికి బస్ డ్రైవర్లు బస్ అపకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సులు ఆపాలని ఆర్టీసి డిఎంను కోరారు. అదేవిధంగా అవంతీపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు రావాలంటే బస్ డ్రైవర్ లు బస్సులు అపట్లేదన్నారు. తక్షణమే బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సూర్య, వెంకటేష్, అఖిల్, కిరణ్, న్యూమాన్, స్వామి పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

-నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

-సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

-సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక సర్వే ఉద్దేశం జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల వివరాలను సేకరిస్తామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని గ్రామ మండల జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు.సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పురోగతిని జిల్లా వారీగా ఏ రోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.కరీంనగర్ నుంచి పాల్గోన్న రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణపై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని అన్నారు.సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు.సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.విసి లో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసి వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని ఏ ఇల్లు మిస్ కాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని షెడ్యూల్ రూపకల్పన స్టిక్కర్ అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు సూపర్ వైజర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని ప్రజల వివరాలకు గోప్యత పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కుటుంబాల ఆదాయ వివరాలు నమోదు అంశంలో ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్ అవసరమవుతుందా కుల వివరాలు సేకరణ సమయంలో బీసీ-సీ వర్గాలకు చెందినవారు ఎస్సీలుగా తెలిపితే ఎలా నమోదు చేయాలి మొదలగు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ వీడియో సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు పాల్గొనగా మధిర తహసీల్దార్ కార్యాలయం నుండి విసి లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ తహసీల్దార్ మిషన్ భగీరథ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చేర్యాల అక్టోబర్ 29 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ వార్డు సభ్యులు బుడిగే విజయ అనారోగ్యంతో ఇటీవల మరణించినందున, మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు. ఎమ్మెల్యే వెంట ఉన్నవారిలో మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ నాయకులు మరియు మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రస్తుత రాజకీయాల ప్రక్షాళన నే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి



**సంగా రెడ్డి అక్షిత ప్రతినిధి..**

ఎం.సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ తుకారం నాయక్ నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సమావేశం కుమార్ అధ్యక్షతన కొనసాగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ. కుల మత ప్రాంతీయ తత్వాలతో ప్రజాలను మభ్య పెడుతున్న ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడమే కామ్రేడ్ ఓంకార్ కు నివాళి అని అన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,అమరజీవి కామ్రేడ్ మద్ధికాయల ఓంకార్ 16 వర్ధంతి సందర్భంగా "ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడి వర్గ,మతోన్మాద,అవినీతి ఆకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజార్చినాయి అని ఆరోపించారు.ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన పాలన చేయకుండా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చారని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలలో ఇంకా కుల మత ప్రాంతీయ తత్వాలు బలపడే విధంగా రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్ అని గుర్తు చేశారు. వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ ఓంకార్ అని తెలిపారు. కలుషితమైన ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన ఏసి వర్గ కుల తత్వాలను నిర్మూలించడం తక్షణ రాజకీయ కర్తవ్యంగా భావించడమే ఓంకార్ కి నిజమైన నివాళి అని ముగించారు

# అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.చాలా వరకు పనులు కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్ లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కంట్రాక్టరలకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.భద్రకాళీ బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు.బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బంది ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని లేని పక్షంలో ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహా నగరంలో ఉన్న మున్సిపల్ జవాన్ మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు స్థానికంగా ఉంటూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు.వెంటనే పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్ లను కానీ, జవాన్ లను కానీ వేంటనే పనుల నుంచి తోలగించాలని ఆదేశించారు.వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్ లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.కాజీపేట మార్కెట్, బాలసముద్రం ప్రధాన కూడలిలా వద్ద చిరు వ్యాపారాలు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారలు చేయడం పట్ల ట్రాఫిక్ కీ, ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వాస్తున్నాయి సంబంధిత శాఖల అధికారులు పోలీస్ వారి సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. స్ట్రీట్ వెండర్ లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం. అందరికీ 15రోజుల నిర్ణత సమయం తెలియజేసి సమస్య పరిస్కరించాలి. కాజిపేట్, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యమ్ ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఏద్దడి లేకుండా చూడలని లేకేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వేంటనే పరిష్కరించాలని తెలిపారు.కార్యక్రమం లో మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ ప్రావీణ్య,గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజి వా అదికారులు పాల్గొన్నారు.

# తలనీలాల వేలంపాట సిద్దిపేట వారికి దక్కింది



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు ఒక సంవత్సరం పాటు అనగా తేదీ 01-11-2024 నుండి 31-10-2025 వరకు జరిగిన వేలం పాటలో రుద్ర ఎంటర్ప్రైజెస్, సిద్దిపేట వారు హెచ్చు పాట రూపాయలు 62,37,000-00పాట పాడి ఉన్నారు మరియు తేదీ 10-07-2024 నుండి 31-10-2024 వరకు ప్రోగు చేయబడిన తలనీలాలు కిలో ఒక్కంటికి రూపాయలు. 8100 -00లకు రుద్ర ఎంటర్ప్రైజెస్ సిద్దిపేట వారు హెచ్చు పాట పాడి ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బాలాజీ, సహాయ కమిషనర్ మెదక్ ఏసి చంద్రశేఖర్, ఆలయ పర్యవేక్షకులు సురేందర్ , శ్రీరాములు, పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలి......

**జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీ ఎన్నిక......**

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

ఆటో డ్రైవర్లు సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని జై భీమ్ ఆటో డైవర్స్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కర్తల శ్రీనివాస్ అన్నారు. జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు కర్తల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ మానవతా దృక్పథంతో ముందుకు సాగలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఆపదలో ఎవరున్నా అలాంటి వారికి వెంటనే సహాయం చేయాలన్నారు. జిల్లా కమిటీ నూతన అధ్యక్షుడు వెలువర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్ము జగదీష్ బాబు, సీనియర్ నాయకుడు జలీల్, సభ్యులుగా గుండు నరసింగరావు, ఎస్కే నిజాం కర్నాల నరేష్, యాట మధు, పోకల దశరథ, ఎండి సాదిక్, మజీద్, పాశం రాజు, ఎస్కే జాంగిర్, మాటూరి నాగరాజు, మర్రి వినయ్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో బండారి సుమన్, బాసాని నవీన్, పొట్ట నరేష్, మధు నాగేష్, అనిల్ దర్గా రమేష్, మోసిన్, బక్కని ఉప్పలయ్య, బి రాములు, నరసింహ మంద వెంకటేష్, కే రాజు, యాదగిరి, ఆంజనేయులు, దొడ్డి సురేష్, సుధాకర్, కనా పాల్గొన్నారు.



# బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించిన: జనగామ ఏసిపి పార్థసారథి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ లో అన్యువల్ ఇన్స్పెక్షన్ రికార్డులను జనగామ ఏసిపి పార్థసారథి మంగళవారం పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి సంబంధించిన కిట్ లను పరిశీలించి పెండింగ్ కేసుల గురించి ఎస్సై హమీద్నూ అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్స్ గురించి రోడ్ యాక్సిడెంట్ జరిగే ప్రదేశాలను గుర్తించి కోర్టు పరిధిలో ఉన్న కేసుల గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.నర్మెట సీఐ ఎం అబ్బయ్య, ఎస్సై ఎస్కె హమీద్, హెడ్ కానిస్టేబుల్ బి నర్సిరెడ్డి, కానిస్టేబుల్స్ ఎండి జమాలుద్దీన్, అనిల్, ఎన్ రాకేష్, వై శ్రీనివాస్ రెడ్డి, కే సత్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పి.విద్యాలక్ష్మి లు పాల్గొన్నారు.



# కొంపల్లి వృద్ధుల సందర్శించిన జిల్లా న్యాయమూర్తి డి. బి షీతల్

**వికారాబాద్ : అక్టోబర్ 29 అక్షిత బ్యూరో**

వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయసేవాధికారాసంస్థ సెక్రెటరీ న్యాయమూర్తి డి. బి షీతల్ జిల్లాలో ని కొంపల్లి లో నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన సెక్రటరీ నిర్వాహకులతో మాట్లాడుతూ ఈ అనాధ వృద్దులు వారు ఉంటున్నారు కాబట్టి వారికి ఏ లోటు రాకుండా వారికి రోజు తాగు జాగ్రత్తలు చూయిస్తూ రోజుకు శుభ్రముగా ఉండేవిదంగా చూసుకోవాలి నేను మళ్ళీ సందర్శిస్తాను అన్నారు అక్కడఉన్నా వృద్దులతో మాట్లాడి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ వృద్ధాశ్రమ నిర్వహిస్తున్న నిర్వాహకునికి వీళ్ళను జాగ్రత్తగా చూసుసు కోవాలని నిర్వాహకుడికి ఆదేశించిన జిల్లా న్యాయసేవాడికారసంస్థ సెక్రటరీ. ఈ కార్యక్రమం లొ చీఫ్ లీగలేడ్ న్యాయవాది వెంకటేష్ డిప్యూటీ లీగలేడ్ న్యాయవాది రాము పాలుగోన్నారు



# ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలకోసం కృషి చేస్తా -పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి విద్యా రంగ పరంగా ఎలాంటి సమస్య పరిష్కరించబడలేదు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం 10 నెలల కాలంలోనే అనతికాలంగా పెండింగ్ లో ఉన్న పండిత పిఈటిల అప్ గ్రేడేషన్ అలాగే బదిలీలు అన్ని కేటగిరీల పదోన్నతులు ఆఖరికి మిగిలిపోయిన పదోన్నతులకు కూడా లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను నింపడం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న గత రెండు దశాబ్దాల కాలం నుంచి ఏ ప్రభుత్వం ఉన్నా కొట్లాడి ఉపాధ్యాయుల పక్షాన నిస్వార్థంగా పోరాడుతున్న నాకు ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశాన్ని కల్పిస్తే చట్టసభల్లో విద్యారంగానికి పటిష్టపరిచేందుకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అందుకోసము మొట్టమొదటగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులందరు ఫారం 19 ద్వారా ఆన్లైన్లో గాని ఆఫ్ లైన్ లో గాని ఈ నవంబరు ఆరవ తేదీ లోపల అప్లై చేసుకోవాల్సిందిగా కోరినారు. స్థానిక సంతోష్ హోటల్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పిఆర్టియు తెలంగాణ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తనను ఎమ్మెల్సీ గా ఎందుకు ఎన్నుకోవాలో తన ఏజెండ ఏమిటో తెలియజేశారు. వాటిలో వచ్చే జూన్ వరకు ఉపాధ్యాయులందరికీ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయించి నేడు స్కూల్ అసిస్టెంట్లుగా రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులకు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఎంఈఓ లు డిప్యూటీ డిఈఓ లు జేయల్ లాంటి ప్రమోషన్లు కల్పించేందుకుగాను కృషి చేస్తాను. సిపిఎస్ విధానాన్ని శాసనమండలిలో ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ విషయం మీద విన్నవించి అవసరమైతే చట్ట సవరణలు కాని ప్రభుత్వ నిర్ణయాన్ని గతంలో మేనిఫెస్టో లో పెట్టించిన అంశాన్ని ప్రస్తావించి వాళ్ళందరికీ ఓపిఎస్ ఇప్పించేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతా 317 జీవోను రద్దు చేయాలని గతంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టించిన విధంగా వెంటనే సాధ్యాసాధ్యాలు అనే కాలయాపన లేకుండా ఉన్నటువంటి ఉపాద్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి ఉపాధ్యాయ మిత్రులకు స్వాంతన చేకూరేలా వారందరికీ స్థానికతను పొందేందుకు శ్రమిస్తాను. ఎస్ ఎస్ ఏ కింద ఉన్నటువంటి అన్ని క్యాడర్లకు కేజీబీవీలకు సీసీఓలకు పిటిఐ లకు గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న అందరికీ అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టి లకు గెలిచిన వెంటనే ఎంటిఎస్ ఇప్పించేందుకు కృషి చేస్తాను. మిగిలిపోయిన భాషా పండితులు పీఈటీలకు వెంటనే మిగిలిన పోస్టులకు అప్ గ్రేడేషన్ చేయించి పదోన్నతులు ఇప్పిస్తాను. అంతేకాకుండా ఉపాధ్యాయ సమస్యలలో సంఘాల కతీతంగా ఎవరూ నా దగ్గరకు వచ్చిన ఇప్పటివరకు వారి కోసం కష్టపడ్డాను పడతాను అలాగే వారికోసం నెలకు జిల్లా చొప్పున జిల్లా ముఖ్య కేంద్రంలో అందుబాటులో ఉండి వారి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను అన్నారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ నాయక్ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ అలాగే మిర్యాలగూడ నాయకులు టీఎస్టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ పిఈటి అసోసియేషన్ బాధ్యులు నాగుల్ మీరా

పిఆర్టియు జిల్లా గౌరవాధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శిరీష 317 బాధితుల నుంచి దుబాకుల శ్రీనివాస్ పిఆర్టి యు తెలంగాణ రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు భద్రాద్రి జిల్లా బాధ్యులు జావేద్ మియా కూచిపూడి దేవేందర్ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ పిటిఐల సంఘం అధ్యక్షులు సైదులు సీసీఓల సంఘం అధ్యక్షులు సత్యవతి అధ్యక్షులు బాబు 98 క్వాలిఫై టీచర్ల సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు అలాగే వివిధ సంఘాల బాధితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కృషక్ భారతి కో- ఆపరేటివ్ లిమిటెడ్ (క్రిబ్ కో) ఆర్ జి బి మెంబర్ గా జుట్టుకొండ సత్యనారాయణ

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**



భారత ప్రభుత్వం నుండి స్వతంత్ర నియంత్రణ పొందిన బహుళ రాష్ట్ర సహకార సంస్థ అయిన కృషక్ భారతీ కో- ఆపరేటివ్ లిమిటెడ్(మల్టీ స్టేట్ కోపరేటివ్ సంస్థ ) క్రిబ్ కో (ఆర్ జి బి)మెంబెర్ హైదరాబాద్ కన్స్టన్సీ గా రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాదులోని హాకా భవన్ లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జుట్టుకొండ మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించిన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మంత్రి శ్రీ నల మాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి కి రాయినిగూడెం సహకార సంఘ పాలకవర్గం, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.


# మేరా యువ భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ట్రాఫిక్, పరిశుభ్రత పై అవగాహన

**వరంగల్, అక్షిత బ్యూరో:**

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము , మై భారత్ డిపార్ట్మెంట్ సౌజన్యంతో, నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ అనే కార్యక్రమంలో భాగంగా మేరా యువభారత్ తో దీపావళి పండగ అనే నినాదంతో వరంగల్ పట్టణంలోని వివిధ ట్రాఫిక్ కూడళ్లలో 200 మంది యువత ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మేరా యువ భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నిన్నటి రోజు ఏసిపి ట్రాఫిక్ వరంగల్ వరంగల్ హనుమకొండ కాజీపేట్ డివిజన్ లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సహకారంతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ హనుమకొండ చౌరస్తా నుండి పోలీస్ హెడ్ కోటర్స్,అదాలత్ జంక్షన్ వరకు మేరా యువ భారత్ వాలంటరీ యూత్ విద్యార్థిని విద్యార్థులచే ట్రాఫిక్ జంక్షన్ ల దగ్గర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ని వారికి తెలియపరుస్తూ వారి ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించారు ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్ నెహ్రూ యువ కేంద్ర ఏ సిటీ దేవీలాల్,ఆకులపెల్లి మధు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ఈసం నారాయణ, వెల్దండ సురేష్ మేరా యువ పాల్గొన్నారు. .



# స్వయం సహకార సంఘాలకు ఐదున్నర కోట్లు వడ్డీ లేని రుణం అందజేత




**నర్సంపేట , అక్షిత ప్రతినిధి**

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఐదున్నర కోట్ల రూపాయల చెక్కులను అందజేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. స్వయం సహకార సంఘాలకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట మండలంలోని 11 గ్రామాలకు గాను 55 గ్రూపులకు ఐదున్నర కోట్ల రూపాయలు కుటీర పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు గాను మహిళా సాధికారత కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని గ్రామాలలో ఇంటి పరిసరాలలో కూరగాయల చెట్లు పెట్టడం, కోళ్లు మేకలు పెంపకం, పాల ఉత్పత్తులు చేయడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని, మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉన్నారు. అనంతరం కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ. ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలని సంవత్సర కాలం పాటు చేసిన కష్టం తో వచ్చిన డబ్బు ఒక్కరోజు అనారోగ్యంతో పోతుందని అందువల్ల ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 20 రూపాయలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం హెల్త్ పాలసీలు తీసుకోవడం ద్వారా కుటుంబంలో ఆర్థికంగా చితికి పోకుండా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అడిషనల్ డైరెక్టర్,ఎంపీడీవో, మండల సమైక్య అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.



# టైజా ఆధ్వర్యంలో కొడారి వెంకటేష్‌కు సన్మానం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ (టైజా) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పులే జాతీయ అవార్డు గ్రహీత కొడారి వెంకటేష్ యాదవ్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలో 27 రాష్ట్రాల్లో విస్తరించిన బహుజన సాహిత్య అకాడమీ, కొడారి వెంకటేష్ సేవలను గుర్తించి మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ జాతీయ అవార్డును అందజేయడం చాలా అభినందనీయం అని అన్నారు. కొడారి వెంకటేష్ కు భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహులు యాదవ్ , జిల్లా కమిటీ సభ్యులు ఎల్లముల వెంకటేష్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా సెక్రెటరీ బింగి జంగయ్య యాదవ్, నాయకులు ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ పల్లి మూడవ వార్డులో బస్ స్టాప్ నుండి అంగన్వాడి వరకు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ముఖ్యఅతిథిగా విచ్చేసి మంగళ వారం రోజు ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్ కంతి సంధ్య దయాకర్, స్థానిక నాయకులు బత్తుల వీరారెడ్డి, వడాల రాజు, శ్రీశైలం, డి ఈ స్వరన్ కుమార్, వార్డు ఆఫీసర్లు,స్థానిక పెద్దలు, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్లకు తావివ్వం

## రహదార్లను మెరుగు పర్చుతాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో ఎక్కడ మట్టిరోడ్డు అన్నదే లేకుండా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం పగిడిమర్రి గ్రామం సమీపంలోని సోమన్న వాగు వద్ద 38 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మూడు డబుల్ రోడ్లు, హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా, 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో ఆర్ అండ్ బి రహదారులకు 600 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ,శ్రీశైలం- దేవరకొండ రహదారి అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేస్తున్నామని ,కనగల్ జంక్షన్ ను 8 కోట్ల రూపాయలతో వెడల్పు చేయడం జరుగుతున్నదని, అంతేకాక అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ధర్వేశిపురం రోడ్డు వెడల్పు చేసి నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయనున్నామని, అలాగే తిప్పర్తి జంక్షన్ ను 9 కోట్ల రూపాయలతో వెడల్పు చేసే పనులు ప్రారంభించడం జరిగిందని, ఇటీవలే మిర్యాలగూడలో 147 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారి పనులు ప్రారంభించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. 38 కోట్ల రూపాయలతో చేపట్టిన కొత్తపల్లి- పగిడిమర్రి, పగిడిమర్రి- మదనపురం ,పగిడిమర్రి- కుదవన్ పూర్ రోడ్లతోపాటు, పగిడిమర్రి అంతారం డబుల్ రోడ్డు పనులు బుధవారం నుండి ప్రారంభం చేసి పది నెలల్లో బ్రిడ్జితో సహా పూర్తి చేస్తామని చెప్పారు. పగిడిమర్రి రోడ్డుతో పాటు, చెక్ డ్యామ్ సైతం నిర్మిస్తున్నామని, దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా గ్రామాల నుండి మండల కేంద్రానికి,మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి సుమారు 12 వేల కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్లు,కాలువలు పూర్తి చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ద్వారా 100 కోట్ల రూపాయలు చేయించి వారం రోజుల నుండి బ్రాహ్మణవెల్లెముల లిఫ్ట్ పనులు నడుస్తున్నాయని, మూడు మాసాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వనున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ సొరంగం బడ్జెట్ ను 4600 కోట్లకు పెంచి అమెరికా నుండి ఇంజన్ బేరింగ్ ని తెప్పించి రెండు నెలల్లో పనులు ప్రారంభించనున్నామని, రెండేళ్లలో ఎస్ఎల్ బీసీ పనులు పూర్తి చేసి రెండు పంటలకు నీళ్లు ఇస్తే రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతుందన్నారు. దీపావళి తర్వాత ఇల్లు లేని నిరుపేదలకు అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వడంతో పాటు, మిగిలిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. నవంబర్ నెలలో నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, బ్రాహ్మణ వెల్లెములను రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరు ఎన్ని మాట్లాడినా మూసీ నది శుద్దీకరణ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి నల్గొండ- ముషంపల్లి ఆర్అండ్ బి రహదారి నుండి ఐత వారి గూడెం వరకు 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,ఆర్అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, డి ఈ గణేష్,ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా కుటుంబ సర్వే .. ప్రతి అంశం కీలకం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఉదయాదిత్య భవన్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ,సిపిఓ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఇతర అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .

